పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, ఫిబ్రవరి 5 : పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, తాసీల్దార్ శివశ్రీనివాస్, ఎంపీడీవో రమేశ్‌కుమార్, విండో మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, శంకర్, లింగం, అశోక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 5 : మండలంలోని వీరన్నపల్లి బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు నరేందర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి నరేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జీసీసీ మాజీ చైర్మన్ వాల్యానాయక్, వైస్‌ఎంపీపీ వెంకటాచారి, మాజీ జెడ్పీటీసీ సాయికృష్ణ, ఎంపీటీసీ లింగూనాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్, మాజీ సర్పంచులు రాజు, మల్లేశ్ యాదవ్, మహేందర్ ఉన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 5 : బీఆర్‌ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త శేఖర్‌రెడ్డి(52) కుటుంబాన్ని సోమవారం వారు పరామర్శించారు. వారి వెంట జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు, రైతుబంధు మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు

న్యాయయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, వంశీ

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 5 : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌తోపాటు మరిన్ని పథకాలు అమలు చేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం పాలమూరు న్యాయయాత్రలో భాగంగా నారాయణపేట మండలంలోని జాజాపూర్, కొల్లంపల్లి, కోటకొండ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డితో కలిసి యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

హన్వాడ/దేవరకద్ర, ఫిబ్రవరి 5 : గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సోమవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పంచాయతీ కార్మికులు ఎంపీడీవో ధనుంజయగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,760మంది పంచాయతీలో కార్మికులు పని చేస్తున్నారని, వీరికి జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు నెలకు రూ.15, 600 చెల్లించాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్లను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ దేవరకద్ర మండలాధ్యక్షుడు వెంకట్‌రాములు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులుకు గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి, ప్రతి ఏడాది మూడు జతల యూనిఫాం, చెప్పులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు బాలకిష్టయ్య, రాములు, వెంకటయ్య, పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

4వ అదనపు జిల్లా జడ్జ్ కోర్టు, మహబూబ్‌నగర్
ఓఎస్.నెం.19/2015

బిట్వీన్ :
శ్రీ కొత్త చెన్నయ్య మరియు ఇతరులు ... వాది
మరియు
శ్రీ కొత్త సత్యనారాయణ మరియు ఇతరులు ... ప్రతివాదులు

పై కేసును శ్రీ కొత్త చెన్నయ్య మరియు ఇతరులు సత్యనారాయణ మరియు ఇతరులు జర్చర్ల గ్రామ శివారులోని సర్వే నెం.354, 355, 357 లో గల భూమిపై భాగపరిష్కారం గురించి సివిల్ దావా ఓ.ఎస్. నెం. 19/2015 కేసు వేయడం జరిగినది. ఇట్టి కేసులో ప్రతివాదులుగా చేర్చబడిన (1) శ్రీమతి డి.యాదవేణి రెడ్డి భర్త టి. యుగంధర్ రెడ్డి, నివాసము: ఇంటి నెం. 7-17, నేతాజీ రోడ్డు, బాదేపల్లి, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, మరియు (2) శ్రీ అనంతుల సుదర్శన్ రెడ్డి తండ్రి జైపాల్ రెడ్డి, నివాసము: ఇంటి నెం.1-244/6, విద్యానగర్ కాలనీ, బాదేపల్లి, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారిని పై కేసులో 98వ, 99వ ప్రతివాదులుగా చేర్చడం జరిగినది. పై వారికి కోర్టు ద్వారా సమన్స్ మరియు నోటీసులు అందకపోవడం వల్ల కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కనబర్చిన ప్రతివాదులకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు తమరు ప్రత్యేకంగా గాని తాము నియమించుకున్న న్యాయవాది ద్వారా గాని ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పైన తెలిపిన కోర్టు వారి ముందు తేది 09-02-2024 నాడు ఉదయం 10:30 ని॥లకు హాజరు కావాల్సిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. కావున బహిరంగ ప్రకటనను పురస్కరించుకొని తేది 09-02-2024 నాడు కోర్టు ముందు హాజరు కాగలరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

టి. శ్రీనివాస్ గౌడ్, అడ్వకేట్,
ఇం.నెం.1-65/2, కోర్టు ఎదురుగా, జడ్చర్ల
మహబూబ్‌నగర్. సెల్:9848804679

ప్రజావేదికలో తుది నివేదికల సమర్పణ

గండీడ్, ఫిబ్రవరి 5 : ఉమ్మడి గండీడ్ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులపై సోమవారం మండల కేంద్రంలో 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా 1 ఏప్రిల్ 2022 నుంచి 3 మార్చి 2023 వరకు జరిగిన పనులకు సంబంధించిన నివేదికలను అధికారుల ముందు ఉంచారు. మహ్మదాబాద్, గండీడ్ మండలాలకు కలిపి 49 గ్రామ పంచాయతీల పరిదిలో జరిగిన పనులపై విచారణ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి ప్రేమలత, అంబుడ్స్ పర్సన్ సంతోష్, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఏపీవో హరిశ్చంద్రుడుతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలి

- కలెక్టర్ రవినాయక్
- ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ జీ రవినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలపై కూడా ప్రజలు కలెక్టర్‌కు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని, మండల స్థాయిలో ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను ప్రశ్నించారు. మండల స్థాయిలో అధికారులు ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ జ్యోతితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను నమోదు చేయించాలి

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులను నమోదు చేయించాలని కలెక్టర్ జీ రవినాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వృత్తుల వారిని గుర్తించి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి వారి జీవనోపాధి పెంపొందింప జేయాలన్న ఉద్దేశంతోనే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటికే పలు గ్రామాల్లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయడం జరిగిందని, అన్ని గ్రామాల్లో కూడా నమోదు చేయించాలన్నారు. అనంతరం ఎంఎస్‌ఎం ఈ డైరెక్టర్ శ్రీనివాసరావు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం విధివిధానాలను వివరించారు. అదేవిధంగా ఈనెల 13న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద లబ్ధిదారులు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ సమర్పిస్తే సరిపోతుందని ఆయన వివరించారు.

అక్రమాలపై విచారణ జరిపించాలి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 5 : జడ్చర్ల మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని మున్సిపల్ కౌన్సిలర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్ట ర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ము న్సిపల్ కౌన్సిలర్లు చైతన్యచౌహాన్, శశికిరణ్ కలెక్టర్ రవినాయక్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ము న్సిపాలిటీ పరిధిలోని ఇండ్ల నిర్మాణ అనుమతులు, వెంచర్లలో ప్రభుత్వ స్థలాల మార్టిగేజ్, ట్రేడ్ లైసెన్సులు అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా టీస్టాల్స్, టిఫిన్ సెంటర్లు, మెకానిక్ షాపులు, డబ్బాలు ఏర్పాటు చేయడంలో అక్రమాలు జరుగుతున్నాయని వీటిపై విచారణ నిర్వహించాలని కో రారు. కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుకు మద్దతుగా తమతోపాటు కౌన్సిలర్లు శ్రావణి, చైతన్యగౌడ్, శ్రీశైలమ్మ, కోనేటి పుష్పలత సంతకాలు చేసినట్లు వారు తెలిపారు.

కట్నం కోసం వేధిస్తున్నారు

- ఎస్పీకి కానిస్టేబుల్ భార్య ఫిర్యాదు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 5 : నీతికి నిజాయితీకి మారుపేరుగా చెప్పుకొనే పోలీసు వృత్తిలో ఉన్న ఓ పోలీసు కానిస్టేబుల్ తన భార్యపై వివక్ష చూపడమే కాకుండా, ఇద్దరు పిల్లలు ఉన్నా వివాహేతర సంబంధం పెట్టుకొని భార్యను అదనపు కట్నం తేవాలని వేధింపులకు పాల్పడుతున్నాడని బాధితురాలు సంబంధిత కానిస్టేబుల్‌పై ఎస్పీ హర్షవర్ధన్‌కు ఫిర్యాదు చేసింది. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా నవాబ్‌పేట మండలం కొండాపూర్ రాజేందర్ (పీసీ 2189) అనే కానిస్టేబుల్, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని గంత్రావుపల్లికి చెందిన జీ శివనీలను 2014లో వివాహం చేసుకున్నారు. అయితే వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ కానిస్టేబుల్ పెండ్లికి ముందే వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, అది తెలిసి అడిగితే తన భార్యను తీవ్రంగా కొట్టి తన తల్లి గారింటికి పంపించడమే కాకుండా అదనపు కట్నం కింద రూ.5 లక్షలు, ఒక కారు తీసుకొని రావాలని వేధిస్తున్నారని, తన అత్త, మామ, మరుదులు శ్రీనివాసులు, అర్జున్ కూడా బయటికి వెళ్లిపో అని ఒత్తిడి చేస్తున్నారని ఎస్పీకి కానిస్టేబుల్ రాజేందర్ భార్య శివనీల ఫిర్యాదు చేసింది. స్పందించిన ఎస్పీ కానిస్టేబుల్ రాజేందర్‌పై విచారణ చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

సిలిండర్ పైపు లీకై ఎగిసిపడిన మంటలు

- గురుకుల పాఠశాలలో తప్పిన పెను ప్రమాదం

సిలిండర్ నుంచి వస్తున్న మంటలు

మరికల్, ఫిబ్రవరి 5 : మరికల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం వండుతుండగా సిలిండర్ పైపు లీక్ అయ్యి ఒక్క సారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో వంట సిబ్బంది బయటకు పరుగులు తీశారు. ఏం జరిగిందో తెలుసుకొనే లోపు మంటలు ఎక్కువ కావడం తో సిలిండర్ డెలివరీ చేసే వారు అక్కడికి చేరుకొని సిలిండర్‌ను బయటకు వేయడంతో మంటలు ఆగిపోయి పెను ప్రమాదం తప్పింది. సిలిండర్ నుంచి మంటలు ఏర్పడిన సమయంలో వంట గదిలో సుమారు 10 నిండు సిలిండర్లు ఉన్నాయని, వాటిని వెంటనే బయటకు తీశామని సిబ్బంది తెలిపారు. మంటలు రావడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మక్తల్ నుంచి అగ్నిమాపక సిబ్బందిని సైతం పిలిపించా రు. అప్పటికే మంటలు అదుపు కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రత్యేకాధికారులు అందుబాటులో ఉండాలి

బాలానగర్, ఫిబ్రవరి 5 : ప్రత్యేకాధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కమల అన్నారు. సోమవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్ తదితర సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో ముందుగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలు సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ హామీ ఇచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ కల్యాణి, వైస్ ఎంపీపీ వెంకటాచారి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీటీసీలు ప్రదీప్‌కుమార్‌గౌడ్, వెంకట్రాములు, స్నేహలత, మండల కోఆప్షన్ సభ్యులు జమీర్‌పాషా, అధికారులు ఉన్నారు.

ఓటమి గెలుపునకు నాంది

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 5 : క్రీడల్లో ఓటమి గెలుపునకు నాంది అని ఓడిన వారు నిరుత్సాహపడకుండా గెలిచినవారు ఆనందంతో పొంగిపోర్లకుండా క్రీడా స్ఫూర్తిగా ముందుకు వెళ్లాని మక్తల్ సీఐ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 ఏండు, 17 ఏండ్లు లోపు బాలబాలికలకు జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. సోమవారం బహుమతి ప్రదానోత్సవం నిర్వహించగా సీఐ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో చదువుతో పాటు రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, అమ్రేశ్, రమేశ్‌కుమార్ రాఘవేందర్, రాకేశ్ శర్మ, జగదీష్, బీ గోపాలం ఉన్నారు.

జిల్లా ట్రస్మా అధ్యకుడిగా లక్ష్మణ్

పాలమూరు, ఫిబ్రవరి 5 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం ప్రైవేట్ స్కూల్స్ (ట్రస్మా) జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో లక్ష్మణ్ ప్యానల్ విజేతగా నిలిచింది. ఈ ప్యానెల్‌లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్, జనరల్ సెక్రటరీగా ఆయుఃఖాన్, ట్రెజరర్‌గా వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు. అదే విధంగా పట్టణ అధ్యక్షుడిగా వంశీమోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా పూజితరెడ్డి, ట్రెజరర్‌గా రాఘవేందర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా ఎన్నికల అసోసియేట్ సభ్యులు ప్రకాశ్‌బాబు,ఎలక్షన్ కమిటీ నిర్వాహకులు లక్ష్మణ్‌గౌడ్, నర్సింగ్‌రావు, పర్యవేక్షకులుగా రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు మధుసూదన్, చీఫ్ అడ్వైజర్ యాదగిరిశేఖర్‌రావు, ప్రిన్సిపాళ్లు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మున్సిపల్ వర్కర్, ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా చిటికెలో పరిష్కరిస్తామని చెప్పారని, నేడు మా సమస్యలను పరిష్కరించండి మహా ప్రభో అని విన్నవించినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలపై అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఆకుల వెంకటేశ్, ఎర్ర నర్సింహులు, బాలరాజు, విశ్వనాథం, ప్రభాకర్, చిన్నకృష్ణ, శివరాజ్‌తోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు నియమాలను పాటించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

అడ్డాకులలో సీఐతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్

మూసాపేట, ఫిబ్రవరి 5 : రోడ్డుపై ప్రయాణం చేసే ప్రతిఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం అడ్డాకుల మండలంలోని టోల్‌గేట్ వద్ద 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి, వాహనాలలో ప్రయానించే వారు రోడ్డు నియమాలను పాటించాలి. అదేవిధంగా ద్విచక్ర వాహనాలను నడిపే సమయంలో విధిగా తలకు హెల్మెట్‌ను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమన్నారు. అనంతరం ఎస్‌వీఎస్ వైద్య బృందంచే శిబిరం నిర్వహించారు. అడ్డాకుల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలను భూత్పూర్ సీఐ రామకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శిక్షణా ఎస్పీ చిత్తరంజన్, ఎన్‌హెచ్‌ఏఐ-పీడీ హిమాన్ష్, ఎస్సైలు శ్రీనివాసులు, సుజాత, ప్రాజెక్ట్ హెడ్ దీపామద్యా, ప్రాజెక్ట్ మేనేజర్ సంతోష్‌కుమార్, రూట్ ఆఫీసర్ రాకేశ్‌గౌడ్, టోల్‌ప్లాజా బాలమురుగన్, జితేందర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇప్పిస్తా..

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

సమావేశంలో మట్లాడుతున్న డీకే అరుణ

ధన్వాడ, ఫిబ్రవరి 5 : కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, ధ న్వాడలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తానని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. సోమవా రం మండలకేంద్రంలో గావ్ చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉచిత సిలిండర్లు మోదీ ప్రభుత్వం అందించిందని, అదేవిధంగా కరోనా కాలం నుంచి నేటి వరకు పేదలకు ఉచితంగా బియ్యం అందజేస్తున్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సన్‌గౌడ్, రాంచంద్రయ్య, ఉదయభాను, ఉమేశ్‌కుమార్, గోవర్ధన్‌గౌడ్, మాధవి, సురేందర్, గోపి, మల్లయ్య, శ్రీనివాస్‌గౌడ్, వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 5 : పట్టణానికి సమీపంలోని పలు ప్రభుత్వ భూములను సోమవారం కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. కొండారెడ్డిపల్లి శివారులోని 104 సర్వే నెంబర్‌లోని గుట్ట ప్రాంతాన్ని, ఊట్కూర్ మండలం వల్లంపల్లి శివారులోని 47సర్వే నెంబర్‌లో, పళ్ల బురుజు శివారులోని 479సర్వే నెంబర్‌లో, కొరంపల్లి శివారులోని 31 సర్వేనెంబర్‌లో, ఊట్కూర్ మండలం తిప్రాస్‌పల్లి శివారులోని 62,64 సర్వే నెంబర్‌కు సంబంధించిన ప్రభుత్వ భూములను పరిశీలించారు. సరిహద్దులు, ఆయా సర్వేలో భూమి విస్తీర్ణం, భూములకు వె ళ్లేందుకు రహదారి సౌకర్యం తదితర అంశాలను తాసీల్దార్లు, సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు.

9 వరకు ఈవీఎంల తనిఖీ..

రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం (5 నుంచి) నుంచి ఈ నెల 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. సోమవారం పట్టణంలోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎం మిషన్‌ల లెవల్ చెకింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నిలువురాళ్లు విద్యామాస పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, డీఈవో అబ్దుల్ ఘనీ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 5: ఉరేసుకొని ఓ యువకుడు ఆతహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. వన్‌టౌన్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ ప్రాంతంలోని గాంధీ రోడ్ స్కూల్ వెనుకాల నివాసం ఉంటున్న చేతన్ (22) కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. అయితే ఆదివారం తాగడానికి డబ్బులు కావాలని తల్లిదండ్రులతో గొడవ పడడంతో వారు పో లీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి చే తన్‌ను పద్ధతి మార్చుకోవాలని తల్లిదండ్రుల తో గొడవపడొద్దని నచ్చచెప్పారు. అయితే పో లీసులకు తనపై ఫిర్యాదు చేయడంతో తీవ్ర మ నస్తాపానికి గురైన చేతన్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు.

అబాకస్, వేదిక్‌మ్యాథ్స్ పోటీలు

పాలమూరు, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన 30 పాఠశాలల్లోని 300మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు రవీంద్రభారతి పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.

ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన

పాలమూరు, ఫిబ్రవరి 5 : మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం టైమ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ఇంటర్వ్యూ స్కిల్స్, గ్రూప్ డిస్కర్షన్' అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ అసిస్టెంట్ మేనేజర్ అకాడమిక్స్ కేవీ రామన్ విద్యార్థులు ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు ఎలాంటి మెళకువలు పాటించాలనే నైపుణ్యాల గురించి వివరించారు. అనంతరం ఐసెట్ మోడల్ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, నాగలక్ష్మి, వాసంతి పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ఎలాంటి సమస్యలు లేని గ్రామాలుగా ప్రత్యేకాధికారులు తీర్చిదిద్దాలని కలెక్టర్ జీ రవినాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ సముదాయంలో సంబంధింత అధికారులతోపాటు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిర్వహణ బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉంచిందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఈనెల 7వ తేదీ నుంచి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రజలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్‌డీవో యాదయ్య ఉన్నారు.

దేవరకద్ర ఎస్సైగా నాగన్న

దేవరకద్ర, ఫిబ్రవరి 5 : దేవరకద్ర ఎస్సైగా నాగన్న బాధ్యతలను స్వీకరించారు. గతంలో దేవరకద్ర ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్ హన్వాడ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లడంతో వనపర్తి రూరల్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న నాగన్న సోమవా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేవరకద్ర పోలీ స్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.

హన్వాడ ఎస్సైగా..

హన్వాడ, ఫిబ్రవరి 5 : హన్వాడ ఎస్సై వెంకటేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రవి ఎస్పీ ఆఫీసుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటేశ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బందితోపాటు పలువురు నాయకులు నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఐ, ఎస్సైలకు సన్మానం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 5 : మక్తల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సైలను సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డితోపాటు నాయకులు రాజుల ఆశిరెడ్డి, ఎల్లారెడ్డి, అన్వర్‌హుస్సేన్, జయానంద్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికులకు సన్మానం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 5 : పట్టణ పారిశుధ్యం కోసం నిరంతరం పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను సోమవారం ఎదిర (4వ వార్డు) జెడ్పీహెచ్‌ఎస్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం హేమచంద్రుడు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనులు అభినందనీయమన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి మున్సిపల్ కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా వీధుల్లోకి వచ్చే ఆటోల్లో చెత్త వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

హన్వాడ, ఫిబ్రవరి 5 : ఉపాధి హామీ పని కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత మీపై ఉందని డీఆర్‌డీఏ పీడీ యాదయ్య సిబ్బందికి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో తప్పు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. 2022-23 సంవత్సరంలో రూ.6కోట్ల 96లక్షలతో వివిధ రకాల ఉపాధి హామీ పనులు జరిగాయని, ఉపాధి హామీ ఆడిట్‌లో రూ.15వేలు ఫైన్, రూ 20,400 రికవరీ చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు బాధ్యతగా చేపట్టాలని, గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీప్రాద్, ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఏపీవో హైమావతి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సరఫరా బంద్

గండీడ్, ఫిబ్రవరి 5 : గండీడ్ మండలంలోని 33 గ్రామాలకు మూడు రోజుల పాటు (ఈ నెల 8వ తేదీ వరకు) మిషన్ భగీరథ నీటి సరఫరా ఉండదని మిషన్ భగీరథ ఈఈ చల్మారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. భూత్పూర్ నుంచి చించోళి వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా మిషన్ భగీరథ పైపులను సవరించేందుకు మూడు రోజుల సమయం పడుతుందని పేర్కొన్నారు. కొంరెడ్డిపల్లి నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న 33గ్రామాల ప్రజలు సహకరించాలని, 9వ తేదీ నుంచి నీటి సరఫరా యథావిధిగా ఉంటుందని వెల్లడించారు.

వంశీచంద్‌రెడ్డిది అన్యాయ యాత్ర

ధన్వాడ, ఫిబ్రవరి 5 : కాంగ్రెస్ నాయకుడు వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు యాత్ర న్యాయయాత్ర కాదని, అది పూర్తిగా అన్యాయ యాత్ర అని బీఆర్‌ఎస్ మండల నాయకులు విమర్శించారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గండి బాలరాజు, గౌని శ్రీనివాసులు మాట్లాడుతూ పదేండ్లలో ఏనాడు ధన్వాడ ముఖం చూడని కాంగ్రెస్ నేత వంశీచంద్‌రెడ్డి నేడు న్యాయయాత్ర పేరుతో పర్యటించి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి చూసి కూడా అభివృద్ధి చెందలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ధన్వాడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి డిగ్రీ కళాశాలతో పాటు పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయం, బస్టాండ్ తదితర నిర్మాణాలు చేపట్టినా కాంగ్రెస్ నాయకులకు ఇవి కనిపించకపోవడం సిగ్గు చేటన్నారు.

మండలంలోని మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు వేసిన ఘనత రాజేందర్‌రెడ్డిదని, ఏమి తెలుసుకోకుండా ఏదిపడితే అది మాట్లాడడం తగదని వారు హెచ్చరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

జడ్చర్ల, ఫిబ్రవరి 5 : ఐదేండ్లు గ్రామ ప్రజల సహాయ సహకారాలు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు మాచారం మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మాచారంలో గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవిలతోపాటు వార్డు సభ్యులను గ్రామస్తులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.